క్లుప్తంగా

పరామర్శ



వడ్డమాను ఉమాదేవిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాకర్ సుధ

అట్లూరు : 'అమ్మా ఆరోగ్యం ఎలా ఉంది, బాగా విశ్రాంతి తీసుకుంటున్నావా' అంటూ బద్వేలు ఎమ్మెల్యే డాక్టరు సుధా కమలకూరు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు వడ్డమాను ఉమాదేవిని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వడ్డమాను శివరామకృష్ణారావు కోడలు అయిన కమలకూరు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉమాదేవి గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని కమలకూరు గ్రామంలోని తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టరు సుధా ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ పొన్నఓలు బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచు వడ్డమాను సుబ్రమణ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల : మండలంలోని పుల్లివీడులో శనివారం జరిగిన బాబు షూరిటీ– మోసం గ్యారంటీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డికి ఓ సమాచారం తెలిసింది. ఇటీవల ప్రమాదంలో ఎస్సీ కాలనీకి చెందిన ఓబులేసు కాలు విరిగిందని, డబ్బులు లేక ఆసుపత్రికి పోలేదని స్థానికులు చెప్పారు. ఆదివారం నాగార్జునరెడ్డి పుల్లివీడు ఎస్సీకాలనీలో ఓబులేసు ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందచేసి ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు.

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సభ్యులు

బి.కోడూరు : మండలంలోని చెన్నకేశాపురం గ్రామ సమీపాన సగిలేరు ఒడ్డున వెలసిన శ్రీదుర్గాంబదేవి అన్నదాన సత్రానికి ఆదివారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ కమిటీ అధ్యక్షుడు బసిరెడ్డిదుగ్గిరెడ్డి, విరాళం ఇచ్చిన దాత గంగన్నపల్లె గ్రామానికి చెందిన బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బసిరెడ్డిదుగ్గిరెడ్డి మాట్లాడుతూ దుర్గాంబదేవి ఆలయంలో గత పది సంవత్సరాలుగా ఆలయ కమిటీ సభ్యులుగా పని చేస్తూ.. ఆలయాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. అందులో భాగంగానే దాతలు అందించిన రూ.30 లక్షల నిధులతో అన్నదాన సత్రం, రూ.10 లక్షలతో వసతి గదులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులన్నీ కూడా రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశీర్వాదం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

దువ్వూరు : వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి కుమార్తె ఐశ్వర్య, ఉదయ్ కుమార్‌రెడ్డిల వివాహం ఆదివారం దువ్వూరు సీవీవీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ముత్యాల గోవిందరెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే జి.వీరశివారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ వేడుకలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసం.. చంద్రబాబు నైజం

- ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలివ్వడం ... అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం టీడీపీ అధినేత చంద్రబాబు నైజమని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గల శివానగర్‌లో ఆదివారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలను సమావేశపరిచి చంద్రబాబు ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయకుండా చేస్తున్న మోసం గురించి వివరించారు. ఒక్కో కుటుంబం చంద్రబాబు హామీలు అమలు కాకపోవడంతో ఎంత మేర నష్టపోతున్నారో క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయించి చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ హామీలతోపాటు 143కు పైగా హామీలిచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలను రెడ్‌బుక్ పేరుతో వేధించి అక్రమ కేసులు బనాయించడం తప్ప మరేమీ చేయలేదన్నారు. సంపద సృష్టిస్తానని గొప్పలు చెప్పి పథకాలు అమలు చేయకుండానే.. ఏడాదిలోనే ఏకంగా రూ.1.81 లక్షల కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు, తెచ్చిన అప్పు ఎక్కడికి పోయిందో ప్రజలకు తెలపాలని కోరారు. హామీలు ఎప్పుడు అమలు చేస్తారంటూ కూటమి నేతలను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఎంత మేర లబ్ధి పొందారు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో ఎంత మేర నష్టపోయారో గుర్తించాలని కోరారు. అనంతరం చంద్రబాబు మోసపు హామీలతో ప్రజలు ఎంత మేర నష్టపోయారు అనే జాబితాను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటిసుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి తోటనాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ వెంకటకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు టి.సునీల్, మున్సిపాలిటీ నాయకులు పల్లెసుబ్బారెడ్డి, మౌలాలి, షఫి, మురళి, జయరామ్, వలంటీర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో ప్రజలకు వెన్నుపోటు

బద్వేలు అర్బన్ : బూటకపు హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడవడం చంద్రబాబునాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అని మున్సిపల్ చైర్మన్ వాకమళ్లరాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 25, 26 వార్డులకు సంబంధించి ఆదివారం భావనారాయణనగర్‌లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలను సమావేశపరిచి చంద్రబాబు ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయకుండా చేస్తున్న మోసం గురించి వివరించారు. అనంతరం చంద్రబాబు మోసపు హామీలతో ప్రజలు ఎంత మేర నష్టపోయారు అనే జాబితాను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పుత్తా శ్రీరాములు, కౌన్సిలర్లు పుత్తామహేష్, బండిచెన్నయ్య, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు చెన్నకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, పంగానారాయణరెడ్డి, రామచంద్రనాయుడు, చెన్నయ్య, ఓబులేసు, రామ్మోహన్, బాలచెన్నయ్య, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బి.వి.సుబ్బారెడ్డి, చేనేత విభాగం కార్యదర్శి చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



బద్వేలు అర్బన్ : బాబు మోసపు హామీలతో ఎంత మేర నష్టపోయారో జాబితాను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే

హామీలు విస్మరించిన చంద్రబాబు

గోపవరం : మామకు వెన్నుపోటు పొడిచి కుర్చీ లాక్కున్న చంద్రబాబు ప్రజలను మోసం చేయడంలో కూడా దిట్ట అని వైఎస్సార్‌సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణారెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లయ్య పేర్కొన్నారు. మండలంలోని ఎస్.రామాపురం పంచాయతీలో సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నమ్మి కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడితే అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. అనంతరం క్యూఆర్‌కోడ్ స్కానింగ్ చేయించి ప్రజలు ఎంత మేర నష్టపోయారో తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఏ మేరకు నష్టపోయారో జాబితాను ప్రదర్శించారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రతి కుటుంబానికి లబ్ధిదారులు పొందిన వివరాలను కూడా వివరించారు. కార్యక్రమంలో వలంటీర్ల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రవికుమార్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు చిన్నపరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరసింహులు, పొత్తపిశివ, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలసపాడు : సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుదర్శన్

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

అట్లూరు : ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని మణ్యంవారిపల్లె గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీపై వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాలప్రభాకర్‌రెడ్డి, స్థానిక నాయకుడు మన్నెంగంగిరెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తూతూమంత్రంగా అమలు చేస్తూ.. ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ మన్నెం మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నెంవెంకటసుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, శివారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ, డీలర్ కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



బద్వేలు అర్బన్ : జాబితాను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు



గోపవరం: జాబితాను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అట్లూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

కలసపాడు : మండల కేంద్రమైన కలసపాడులో ఆదివారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి తిరిగి సీఎం చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సగిలి సుదర్శన్, అంకన గురివిరెడ్డి మాట్లాడుతూ మండలంలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో చిత్తా రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏవీ భాస్కర్‌రెడ్డి, పులివీరారెడ్డి, కె.సుబ్బారెడ్డి, బి.నారాయణరెడ్డి, రాంబాబు, వెంకటరామిరెడ్డి, సింగరయ్య, బి.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ప్రొద్దుటూరు : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 5న ఉదయం 10 గంటలకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.గురుమూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్–20 సీట్లు, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్–9 సీట్లు, మెకానికల్ ఇంజినీరింగ్–100 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు తమ ఒరిజనల్, మూడు సెట్ల జిరాక్స్ కాపీ ధ్రువ పత్రాలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ప్రభుత్వం ప్రతిపాదించిన ఫీజు రూ.5,400తో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో..

రాజుపాళెం : మండలంలోని వెల్లాల గ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్, ఐదో తరగతికి స్పాట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తులశమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో ఎస్సీ–2 సీట్లు, జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో ఎస్సీ–8, ఓసీ–1, ఎస్టీ–2 సీట్లు, సీనియర్ ఇంటర్‌లో 12 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 9703197899 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

రషీద్ ఖాన్ సేవలు మరువలేనివి



రషీద్‌ఖాన్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు : ఉపాధ్యాయుడు పఠాన్ రషీద్ ఖాన్ సేవలు మరువలేనివని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. రాజుపాళెం జెడ్పీ హైస్కూల్‌లో ఆంగ్లోపాధ్యాయుడుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన రషీద్ ఖాన్‌కు ఆదివారం ప్రొద్దుటూరులోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో పదవీ విరమణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రషీద్ ఖాన్, ఆయన సతీమణి జమ్మలమడుగు ఎంపీడీఓ సయ్యదున్నీసా దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కడప డిప్యూటీ డీఈఓ రాజగోపాల్‌రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేష్‌బాబు, జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాషా, యూనియన్ నేతలు ఈశ్వరయ్య, రాజుపాళెం హైస్కూల్ హెచ్‌ఎం వసుంధర దేవి, ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, తులశీశ్వరయ్య, నజీర్ బాషా, అంకాల్ కొండయ్య, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ అన్నవరం రామమోహన్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికలు

బద్వేలు అర్బన్ : ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్ష స్థానానికి గాను ఆదివారం స్థానిక అమ్మవారిశాలలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో 84 ఓట్ల మెజార్టీతో కొండపల్లి చిన్నసుబ్బారావు విజయం సాధించారు. ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్ష స్థానానికి గాను స్థానిక అమ్మవారిశాలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 1120 ఓట్లకు గాను 1075 ఓట్లు పోలయ్యాయి. అనంతరం 4 గంటల నుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించగా అధ్యక్ష స్థానానికి పోటీలో నిలిచిన కొండపల్లిచిన్నసుబ్బారావుకు 576 ఓట్లు, కె.వి.సుబ్బారావుకు 492 ఓట్లు లభించగా 7 చెల్లని ఓట్లుగా నమోదయ్యాయి. దీంతో కొండపల్లిచిన్నసుబ్బారావు 84 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ధ్రువీకరించి అమ్మవారిశాలలోని అమ్మవారి సన్నిధిలో నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం అమ్మవారిశాలవీధిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికలకు అయ్యపు వెంకటరమణ, చింతకొండువెంకటచెన్నకృష్ణ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అర్బన్ సీఐ ఎం.రాజగోపాల్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు సత్యనారాయణ, జయరామిరెడ్డి, ట్రైనీ ఎస్‌ఐ జగదీశ్వర్‌రెడ్డి సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



అమ్మవారిశాలవీధిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యేదెన్నడు?

పోరుమామిళ్ల : పట్టణంలో మూడేళ్ల నుంచి చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో అటు వాహనదారులు, ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, చెన్ను రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని, ముందుగా డ్రైనేజీ ఏర్పాటు చేయకుండా, రోడ్డు పని చేపట్టడంతో మురుగునీరు నిలిచి పోతున్నదన్నారు. చిన్న వానకే పట్టణంలో మడుగు ఏర్పడుతున్నదన్నారు. ముందుగా 80 అడుగుల రోడ్డుకు మార్కింగ్ ఇచ్చి.. ఇప్పుడు అధికారులు 60 అడుగులతో సరి పెడుతున్నారని, ఇందువల్ల భవిష్యత్తులో మరింత ఇబ్బంది తలెత్తుతుందన్నారు. మండల కోఆప్షన్ మెంబర్ అల్లా మాట్లాడుతూ పట్టణంలో మరి కొన్ని వీధులకు నీరు రావడం లేదని, అధికారులు పరిశీలించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ రమణయ్య, డిప్యూటీ తహసీల్దారు, సర్పంచ్‌లు రవిప్రకాష్‌రెడ్డి, సుధాకర్, చినవీరభద్రుడు, గానుగపెంట ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్

ఎద్దుల ఈశ్వర్‌రెడ్డికి ఘన నివాళి



మైదుకూరు : ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

మైదుకూరు : సమ సమాజ స్థాపనే ఎద్దుల ఈశ్వర్‌రెడ్డికి ఘనమైన నివాళి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్.నాగసుబ్బారెడ్డి తెలిపారు. పట్టణంలోని వీణ విజయరామరాజు కాలనీలో ఆదివారం ఈశ్వర్‌రెడ్డి 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీపీఐ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏపీ రైతు సంఘం నాయకులు పి.శ్రీరాములు, పోతిరెడ్డి భాస్కర్, బీవీ శ్రీనివాసులు, బి.పీరయ్య, ఎం.విజయమ్మ, చేజర్ల రవి, డి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

5న స్మార్ట్ మీటర్లపై నిరసన

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై 5న సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు నాగసుబ్బారెడ్డి, శ్రీరాములు, పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

ప్రొద్దుటూరులో...

ప్రొద్దుటూరు : మండలంలోని ఈశ్వర్‌రెడ్డినగర్ సీపీఐ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, సీనియర్ నాయకుడు గోపాలం రామకృష్ణ, పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సభ్యులు చంద్రశేఖర్, మచ్చా శ్రీను, సోమల శ్రీనివాసులురెడ్డి, ప్రమీల, సుజాత, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చైతన్య, మధు, ప్రభాకర్, నాగేంద్ర, అరుణ్, హర్షవర్ధన్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, నాని, మౌనిష్, తౌసిఫ్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకుడు కొట్టె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బద్వేలులో...

బద్వేలు అర్బన్ : స్థానిక సీపీఐ కార్యాలయం జెవీభవన్‌లో ఎద్దులఈశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్, పట్టణ కార్యదర్శి బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వెంకటరమణ, పి.వి.రమణ, పెంచలయ్య, నాగేష్, పట్టణ నాయకులు నాగరాజు, మునిరత్నం, నాగసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ భవన్‌లో...

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల ఎస్టీయూ భవన్‌లో ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సీపీఐ, ఎస్టీయూ నాయకులు చెన్నయ్య, సునీల్, ప్రసాద్, పీరయ్య, సుబ్రమణ్యం, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, గురయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకిస్తూ రేపు ఆందోళన



మాట్లాడుతున్న బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్

బద్వేలు అర్బన్ : స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని పెంచిన ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యుత్‌శాఖ ఏడీఈ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐసీసీటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్‌మీటర్లను పగులకొట్టమని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును సమర్థించడం, విద్యుత్ ఛార్జీలను పెంచడం దారుణమన్నారు. సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి బాలు, ఏఐఆర్‌ఎల్‌ఏ జిల్లా నాయకులు జకరయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

9న యజ్ఞోపవీత ధారణ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాతమార్కెట్‌లోని శ్రీ రతనాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 9న శనివారం శ్రావణమాస పౌర్ణమి, శ్రవణా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ కమిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీదేవిభూదేవి సమేత రతనాల వేంకటేశ్వరస్వామికి విశేష అభిషేకాలు, అర్చనలతోపాటు ప్రత్యేక అలంకరణ ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 7.30 నుంచి 10 గంటల వరకు యజ్ఞోపవీతధారణ కార్యక్రమం, సాయంత్రం 5.30 గంటలకు 108 మంది మహిళలతో లలితాదేవి అమ్మవారికి జాజిపూలతో సహస్రనామార్చన, రతనాల వేంకటేశ్వరస్వామికి సహస్రనామ కుంకుమార్చన చేయనున్నారు.